క్లుప్తంగా

రూ.10వేల విరాళం

వెల్దండ: మండలంలోని మర్రిగుంతతండాలో నూతనంగా నిర్మిస్తున్న ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణానికి శుక్రవారం సింగిల్‌విండో డైరెక్టర్ మెక్తాల శేఖర్ రూ.10 వేలను విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిభావంతో మెలగాలన్నారు. ఆలయానికి దాతలు ముందుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు చందులాల్, చందర్, గోపినాయక్, బొజ్జానాయక్, జయేందర్, పంతు, రామ్‌సింగ్, రవి, మణిపాల్, తావురియానాయక్ తదితరులు ఉన్నారు.

విధులను బాధ్యతగా నిర్వర్తించాలి

కల్వకుర్తి రూరల్: పట్టణంలో నిర్వహించిన జాబ్‌మేళాలో ఉద్యోగాలు పొందిన వారు విధులను బాధ్యతగా నిర్వర్తించాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సూచించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో ఉన్న ఎలక్ట్రానిక్ కంపెనీలో ఉద్యోగాలు పొందిన నియోజకవర్గ మహిళలను ఆయన కలిసి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, రవి యాదవ్, ఝాన్సీ, గంగ తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం విడుదల

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో శుక్రవారం వైదిక బ్రాహ్మణ పరిషత్ సమావేశం నిర్వహించారు. సమావేశ అనంతరం సంఘం గౌరవ అధ్యక్షుడు సుధీర్ శర్మ అధ్యక్షుడు శ్రీనివాస్ శర్మ నూతన తెలుగు సంవత్సర పంచాంగాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు శివరామ శర్మ, డివిజన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనరసింహారావు, రామారావు, లక్ష్మణామూర్తి, చంద్రశేఖర శర్మ, గోపాలశర్మ, దత్త శర్మ, రఘు, యుగంధర్, హనుమంతరావు, ప్రభాకర్ శర్మ, భాస్కర్ పాల్గొన్నారు.

రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వండి

పెద్దకొత్తపల్లి: మండలంలో ట్రాన్స్‌ఫార్మర్ల కోసం డీడీలు కట్టిన వారందరికి ఇవ్వాలని కోరుతూ బీజేపీ నాయకులు టీజీఆర్‌ఎఫ్ అధికారికి మండల బీజేపీ అధ్యక్షుడు పరశురామ్, సధాకర్‌రావు వినతి పత్రాన్ని అందజేశారు. 500 మంది రైతుతు ఎదురుచూస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో భీమేష్, తిరుమల్, శివ, అర్జున్, రాములు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

తాడూరు: మండలంలోని మేడిపూర్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓ శ్రీనివాస రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులు బాగా చదివి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. అయ్యారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

అచ్చంపేట రూరల్: ప్రభుత్వం, వివిధ స్వచ్ఛంద సంస్థలు కల్పించే అవకాశాలను విద్యార్థులు, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని డీఈఓ రమేష్‌కుమార్ కోరారు. శుక్రవారం పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఏర్పాటు చేయబోయే కోర్సుకు సంబంధించి వివరాలను సేకరించారు. అనుకూల పరిస్థితులను, ఇతర విషయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదికను పంపిస్తామన్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం కమ్యూనిటీ సమాచార పరిశోధన ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏటీడీఓ యాదమ్మ, ఈజీఎస్ ఏపీడీ శ్రీనివాస్, ఇన్‌చార్జ్ ఎంఈఓ జీవన్‌కుమార్, రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్య నాణ్యతపై సమావేశం

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని మాడల్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో కల్వకుర్తి కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీపాద శార్వాణి అధ్యక్షతన డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్‌ల సమావేశం ఏర్పాటు చేశారు. డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులకు టెక్నాలజీకి అణుగుణంగా అందించే విద్యపై, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచటం, పోటీపరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయటంపై చర్చించారు. సమావేశంలో జిల్లాలోని పలు డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్‌లు అంజయ్య, కృష్ణయ్య, రవి, ఉదయ్, రాములు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించొద్దు

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాల డీలర్లు నిబంధనలు ఉల్లంఘించొద్దని ఏఓ కమల్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన పరిశీలించారు. నాణ్యమైన విత్తనాలను అందించాలని సూచించారు. పలు రికార్డులను తనిఖీ చేశారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

కల్వకుర్తి రూరల్: రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రాథమిక సహకార సంఘాలు పనిచేస్తునట్లు పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో మహజన సభ సమావేశం నిర్వహించారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఎజెండా రూపొందించి ఆమోదించారు. బడ్జెట్ రూపొందించి సభ్యులు మద్దతు తెలిపారు. అనంతరం పీఏసీఎస్ పరిధిలోని 24 మంది రైతులకు రూ.2 కోట్ల రూపాయల దీర్ఘకాలిక రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. రాములు నాయక్, పుల్లారెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, శ్రీనివాసరావు, సలీమా బేగం, ఫరీద్, సైదమ్మ, సీఈఓ వెంకటరెడ్డి రైతులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రుణాలు చెల్లించాలి

చారకొండ: సింగిల్‌విండో ద్వారా తీసుకున్న రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి, కొత్త రుణాలు పొంది అభివృద్ధికి సహకరించాలని సింగిల్ విండో చైర్మన్ జెల్ల గుర్వయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ గుర్వయ్య గౌడ్ సమక్షంలో మహజన సభ నిర్వహించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన పనులు, జమ ఖర్చులుపై సీఈఓ వెంకటయ్య సంఘంలోని సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి ధాన్యం సేకరించినట్లు పేర్కొన్నారు. సొసైటీలో దాదాపుగా 4542 సభ్యత్వాలు ఉన్నారని, సొసైటీ ద్వారా దాదాపుగా రైతులకు రూ. 9.8 కోట్లు రుణాలు ఇచ్చి, ఇప్పటి వరకు 60 శాతం వసూలు చేసినట్లు పేర్కొన్నారు. దీర్ఘకాలిక రుణాలు రూ.39.80 లక్షలు, స్వల్పకాలిక రుణాలు రూ.13.65 లక్షలు అందించామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి స్వల్పకాలిక, చిరు వ్యాపారులకు రుణాలు ఇస్తామన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, డైరెక్టర్లు కొండలయ్య గౌడ్, జగన్మోహన్, నిర్మల్‌రావు, పర్వతాలు, పాండు, సత్యం సిబ్బంది బీమయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.



కల్వకుర్తిలో చెక్కులు పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి

అంచనా బడ్జెట్‌పై ఆమోదం

ఉప్పునుంతల: స్థానిక ప్రాథమిక సహకార సంఘం అభివృద్ధిలో సంఘం సభ్యులు, పాలక వర్గ సభ్యులు సహకారం ఉందని పీఏసీఎస్ చైర్మన్ సత్తు భూపాల్‌రావు అన్నారు. స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన మహజన సభ నిర్వహించారు. ఏడు నెలల వ్యవధిలో సంఘం లావాదేవీలు, రాబోయే ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్‌పై చర్చించి ఆమోదించారు. పీఏసీఎస్ సీఈఓ రవీందర్‌రావు, డైరెక్టర్లు సూరం నారాయణ్‌రెడ్డి, సాయిబాబు, శ్రీనివాసులు, లింగమయ్య, కృష్ణయ్య, వెంకటమ్మ, వెంకటయ్య, తదితరులు, సంఘ సభ్యులు అనంతరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, అల్వాల్‌రెడ్డి. పద్మమ్మ, మేగారెడ్డి, మధన్‌మోహన్‌రెడ్డి, రంగయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యాన్ని కాపాడుకుందాం

నాగర్‌కర్నూల్‌రూరల్: ముస్లింలు, హిందువులు సోదరభావంతో మెలిగి మతసామరస్యాన్ని కాపాడాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి సూచించారు. శుక్రవారం రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు స్థానిక సాయిగార్డెన్‌లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇఫ్తార్ విందులో పాల్గొని రంజాన్ పర్వదిన శుభాకాంక్షలను తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ, సీఐ, ఆర్డీఓ, తహసీల్దార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాగర్‌కర్నూల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు, ముస్లిం మత పెద్దలు, మాజీ కౌన్సిలర్, పాల్గొన్నారు.

వీల్‌చైర్ల పంపిణీ

స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం దివ్యాంగులకు కూచుకుళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్లను ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులకు అండగా ఉంటానన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు, మాజీ కౌన్సిలర్ కావలి శ్రీను, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



కొల్లాపూర్: పట్టణంలోని బాబూ జగ్జీవన్‌రామ్ చౌరస్తాలో శుక్రవారం ఐకేపీ వీఓఏలు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐకేపీ వీఓఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడారు. ఎన్నికల సమయంలో వీఓఏలకు నెలకు రూ.20 వేల వేతనం ఇస్తామన్న హామీని నెరవేర్చాలన్నారు. వీఓఏల న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం పోరాటాలు చేపడతామన్నారు. పాలకులు ఇప్పటికైనా స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వీఓఏ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహ, నాయకులు జగన్, బాలకృష్ణ, అలివేల, ఈశ్వరమ్మ, లక్ష్మి, రాము, బద్రి, అర్జునయ్య, మాధవి తదితరులు ఉన్నారు.

ముస్లింలకు దుస్తుల పంపిణీ

కొల్లాపూర్/కల్వకుర్తి రూరల్: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని టీపీసీసీ నాయకులు రంగినేని జగదీశ్వరుడు పలువురు పేద ముస్లింలకు దుస్తులు పంపిణీ చేశారు. పట్టణంలోని శ్రీవాణి విద్యానిలయంలో ఆయన ముస్లింలకు దుస్తులతో పాటు, పండ్లు, స్వీట్లు, వస్తు సామగ్రిని అందజేశారు. అదేవిధంగా కల్వకుర్తిలో మిత్ర ఫౌండేషన్ అధ్యక్షుడు రసూల్ ఖాన్ సమకూర్చిన సరుకులను వ్యవస్థాపక అధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి అందజేశారు. న్యాయవాది మధుసూదన్‌రావు, నాయకులు జమీల్ అహ్మద్‌ఖాన్, వెంకటస్వామి, గోవింద్‌గౌడ్, రజక స్వామి, కృష్ణచైతన్య తదితరులు ఉన్నారు.

నల్లమల విద్యార్థుల ప్రతిభ

అచ్చంపేట రూరల్: ఐఐటీ ఫౌండేషన్ స్పెక్ట్రోపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ పరీక్షలో పట్టణంలోని ఎంఎస్‌ఎన్ ఎక్సలెంట్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాల విద్యార్థులు పరీక్షలు రాయగా అచ్చంపేట ఎంఎస్‌ఎన్ ఎక్సలెంట్ గ్రామర్ హైస్కూల్‌కు చెందిన శ్రీజ, సంజయ్, చరణ్, హరిప్రియ గోల్డ్‌మెడల్, కృష్ణవేణి, సోఫియానా, శివ, సాత్విక్ సిల్వర్ మెడల్‌కు ఎంపికయ్యారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శుక్రవారం స్కూల్ చైర్మన్ సీఎం రెడ్డి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మన్సూర్, ప్రిన్సిపాల్ వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

లింగాల: మండలంలోని మగ్దూంపూర్ చౌరస్తాలో శుక్రవారం ఎస్‌ఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనఖీ నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్ సీట్ బెల్ట్ పెట్టుకోవాలన్నారు. సిబ్బంది, తదితరులు ఉన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగరాజు



కొల్లాపూర్: పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం గ్రామానికి చెందిన న్యాయవాది పోతుల నాగరాజు ఎన్నికయ్యారు. శుక్రవారం కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ నూతన కమిటీని న్యాయవాదులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోతుల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా నలవల నిరంజన్, ప్రధాన కార్యదర్శిగా పానుగంటి బాలస్వామి, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా రాసుల కురుమూర్తిలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఎండీ నజీరోద్దీన్ వ్యవహరించారు.

నిబంధనల ప్రకారమే ఉపాధి పనులు



వెల్దండ: జాతీయ ఉపాధి హామీ పథకంలో నిబంధనల ప్రకారం కూలీలు పనులు చేయాలని ఏపీఓ ఈశ్వర్‌జీ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చెర్కూర్‌లో ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు జారీ చేసిన ఆదేశాలను కూలీలకు వివరించారు. ఈ నెల 31వ తేదీ వరకు మస్టర్స్‌లో ఎఫ్‌టీఓ చేసి పనులను పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్ నెల నుంచి కొత్త మస్టర్ ద్వారా పనులను కల్పిస్తున్నట్లు వివరించారు. భూమి చదును చేయుట పనులను ఎస్సీ, ఎస్టీ రైతుల పొలాల్లో చేపట్టాలన్నారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఆయన వెంట టీఏలు, ఫీల్డ్‌అసిస్టెంట్లు, మేట్లు ఉన్నారు.

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

అచ్చంపేట రూరల్: వక్ఫ్‌బోర్డుకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం బిల్లు తేవడాన్ని నిరసిస్తూ శుక్రవారం పట్టణంలోని జామె మసీద్ దగ్గర ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ బిల్లును ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును రద్దు చేయాలి

కోడేరు: వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును రద్దు చేయాలని మైనార్టీ మాజీ మండల కోఆప్షన్ మెంబర్ లబ్బుల్ కరీం, ఎండీ యాహియా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని మసీద్ ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎండీ సుల్తాన్, మక్బుల్, ఉస్మాన్, హఫీజ్, ఇమ్రాన్, బాబు, మోసిన్, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.



టెండర్‌ను రద్దు చేయాలని వినతి



తెలకపల్లి: మేజర్ గ్రామ పంచాయతీ పశువుల సంత టెండర్‌ను రద్దుచేయాలని కోరుతూ శుక్రవారం గ్రామస్తులు కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. మూడు రోజుల కిందట నిర్వహించిన పశువుల సంత టెండర్‌ను రూ.46.5 లక్షలకే వేలం పాట ద్వారా దక్కించుకున్నారని వివరించారు. గత సంవత్సరం రూ.68 లక్షలకు వేలం పాట పాడారని గుర్తు చేశారు. కాంట్రాక్టర్లు, అధికారులు చేతివాటం ప్రదర్శించారని ఆరోపించారు. టెండర్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి సుందర్ రెడ్డి, బోమ్మసాని శివ, కృష్ణయ్య, బాషమోని మల్లేష్, సత్యనారాయణ, ఎత్తపు శ్రీను, సాయి, శివ, రమేష్ పాల్గొన్నారు.

వాటర్‌బాటిళ్ల వితరణ

తాడూరు: మండలంలోని ఇంద్రకల్ పాఠశాల విద్యార్థులకు క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో 75 మంది విద్యార్థులకు వాటర్‌బాటిళ్లను వితరణ చేశారు. నీటి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు క్లాస్‌మేట్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి శ్రీనివాసులు, నాగలక్ష్మి, వెంకటదాసు, నిర్మల, శ్రీదేవి, శివరాములు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీ

వెల్దండ: మండలంలోని కంటోనిపల్లి, కుప్పగండ్ల, చౌదర్‌పల్లి, పెద్దాపూర్, చెర్కూర్, గొల్లోనిపల్లి, చొక్కన్నపల్లి గ్రామాల్లో రేషన్ దుకాణాలను శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ దీపిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా షాపుల్లో గతంలో ఉన్న బియ్యం స్టాక్ వివరాలను డీలర్లను అడిగి తెలుసుకుని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లడుతూ మండలంలోని 37 రేషన్ షాపులకు ప్రభుత్వం సన్నబియ్యంను సరఫరా చేస్తుందన్నారు. రేషన్‌డీలర్ల మండల అధ్యక్షులు జంగయ్య, ఆయా షాపుల రేషన్ డీలర్లు తదితరులు ఉన్నారు.

ధ్యానంతో ప్రశాంతత

కొల్లాపూర్ రూరల్: ధ్యానంతో ప్రశాంతత కలుగుతుందని సీనియర్ పిరమిడ్ మాస్టర్లు జయశ్రీ, శ్రీనివాస్ యాదవ్, మాధవిలు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సింగోటం, అంకిరావు పల్లి గ్రామాలలో ఉన్న ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ధ్యానంపై అవగాహన కల్పించారు. మాంసహారానికి దూరంగా ఉండాలని శాకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డీలర్లతో సమావేశం



తాడూరు: వచ్చే నెల నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని డిప్యూటీ తహసీల్దార్ మహ్మద్ అలీ అన్నారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రేషన్‌డీలర్లకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సమావేశంలో డీలర్ల సంఘం అధ్యక్షుడు నరసింహులు, కార్యదర్శి జెట్టి చంద్రయ్యతో పాటు ఆయా గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

కొల్లాపూర్ రూరల్: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం మండలంలోని ముక్కిడిగుండం గ్రామ సమీపంలో పెద్ద వాగుపై నూతనంగా నిర్మించిన హైలెవల్ బ్రిడ్జిని మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రూ.9 కోట్ల నిధులతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. దీంతో ముక్కిడిగుండం, నార్లాపూర్, మొలచింతలపల్లి గ్రామాల ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామాల, మండల, నాయకులు పాల్గొన్నారు.



బ్రిడ్జిని ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



వెల్దండ: మండల కేంద్రంలోని హైదరాబాదు-శ్రీశైలం జాతీయ రహదారిపై శుక్రవారం గిరిజన సంఘం నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. లంబాడీలు మాట్లాడే గోర్‌బోలీ భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీ ఆమోదానికి కృషి చేసిన ముఖ్యమంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బాణావత్‌శంకర్‌నాయక్, నాయకులు కాడురామ్‌నాయక్, అరుణ్‌నాయక్, నర్సింగ్‌నాయక్, గోపాల్‌నాయక్, భక్యనాయక్, సుదీర్‌నాయక్, తదితరులు ఉన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలో 9న నిర్వహించే భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మహాసభలకు సంబంధించిన కరపత్రాలను స్థానిక లక్ష్మణచారి భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ భారతదేశంలో నిర్మాణ రంగం చాలా కీలకమైందని రూ.10 కోట్లకు పైగా కార్మికులు పనిచేస్తున్నారని భవన నిర్మాణ రంగ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. చిన్నపాగ శ్రీనివాసులు, నాయకులు వెంకటస్వామి, సిద్దేష్, విజయ్, బాలపీరు, రవి, కొండన్న, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

కూలిన మట్టి ఇల్లు

కోడేరు: మండల కేంద్రానికి చెందిన బొమ్మగల్ల కిష్టయ్యకు సంబంధించిన మట్టి ఇల్లు శుక్రవారం కూలింది. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉదయం 9 గంటల ప్రాంతంలో ఇంటి పైకప్పు ఒక్కసారిగా కూలింది. ఇంట్లో ఉన్న ద్విచక్రవాహనం, సరుకులు ధ్వంసం అయినట్లు బాధితుడు వాపోయాడు. మొత్తం రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.

కొత్త బీరువాలు సరఫరా

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి రూ.1.70 కోట్లతో తయారు చేసిన నాలుగు కొత్త బీరువాలు శుక్రవారం కార్యాలయానికి చేరాయి. రికార్డులను, పలు వస్తువులను భద్రపర్చేందుకు ప్రభుత్వం అందజేసిందని తహసీల్దార్ జేకే మోహన్ తెలిపారు.

శివుని గుట్టను పరిశీలించిన ఎస్‌ఐ

వెల్దండ: మండల కేంద్రంలోని శివుని గుట్టను శుక్రవారం ఎస్‌ఐ కురుమూర్తి పరిశీలించారు. గుట్టపై ఉన్న మైసమ్మ దేవాలయానికి సంబంధించిన గుండును గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసేందుకు యత్నించారని ఉత్సవ కమిటీ సభ్యులు ఈనెల 26న ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్‌ఐ ఘటన స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. ఆయన వెంట ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఘనంగా వనమహోత్సవం



తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ వాసులు శుక్రవారం వనమహోత్సవం నిర్వహించారు. ఇంటికి తాళాలు వేసి సమీపంలోకి వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి వంటావారు చేసుకున్నారు. పిల్లలలో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. సాయంత్రం ఇంటికి చేరుకున్నారు.

రుణమాఫీ అమలులో ప్రభుత్వం విఫలం



పెంట్లవెల్లి: రుణమాఫీ అమలులో ప్రభుత్వం విఫలం అయ్యిందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు విమర్శించారు. పీఏసీఎస్‌లో 499 మంది రైతులకు రుణమాఫీ కాకపోవడంతో శుక్రవారం మండల కేంద్రంలోని సొసైటీ ఎదుట ప్రధాన రహదారిపై బీఆర్‌ఎస్ నాయకులు రాస్తారోకో చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.2 లక్షల రుణమాఫీ అని చెప్పి రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకుని మోసం చేసిందన్నారు. పెంట్లవెల్లి సొసైటీలో దాదాపు 499 మంది రైతులకు రూ.3.26 కోట్ల రుణం తీసుకున్నారని ఏ ఒక్కరికి రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రుణ మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. సింగిల్‌విండో చైర్మన్ విజయరామారావు, నాయకులు రాజేష్, సురేందర్‌గౌడ్, రాంచందర్, సత్యం, భాస్కర్, అబ్దుల్ హుసేన్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే సొసైటీ లక్ష్యం

తాడూరు: రైతు సంక్షేమమే సొసైటీ లక్ష్యమని సింగిల్‌విండో చైర్మన్ కాయితి రాంచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయా గ్రామాల డైరెక్టర్లతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విత్తానాలతో పాటు ఎరువులను అందుబాటులో ఉంచామన్నారు. నూతనంగా నిర్మించిన సంఘ భవనంలోని షట్టర్లు, ఫంక్షన్‌హాల్‌ను లీజ్‌కు ఇవ్వనునట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఏప్రిల్ 4న ఉదయం 11 గంటలకు ఓపెన్ టెండర్ పక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు సమావేశంలో ఆయా గ్రామాల డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


రూ. 70 వేలు విరాళం

వెల్దండ: మండలంలోని చౌదర్‌పల్లిలో మినరల్ వాటర్ ప్లాంట్ మరమ్మతు కోసం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రూ.70 వేలు విరాళం అందజేశారు. శుక్రవారం గ్రామస్తులు హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి గ్రామంలోని మినరల్ వాటర్ ప్లాంట్ మరమ్మతు సహకరించాలని కోరారు. ఆయన స్పందించి ఆర్థికసాయం అందజేశారు. గ్రామస్తులు వెంకటయ్య, చంద్రశేఖర్, కొండల్, మల్లయ్య, బాలరాజు, శ్రీశైలం, ప్రతాప్‌రెడ్డి, రామాదాసు, స్వామి తదితరులు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత: కేసు నమోదు

తెలకపల్లి: అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తునున్న ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం మండలంలోని నడిగడ్డ గ్రామశివారులోని దుందుబీ వాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా నడిగడ్డ గ్రామానికి చెందిన కనకాల జంగయ్య ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తున్నాడు. ట్రాక్టర్‌ను సీజ్‌చేసి డ్రైవర్ జంగయ్యపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ నారాయణ తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై..




తెలకపల్లి: వ్యక్తి అదృశ్యమైన ఘటనలో శుక్రవారం కేసు నమోదైంది. హెడ్‌కానిస్టేబుల్ పరశురాములు మాట్లాడుతూ మండలంలోని బొప్పల్లి గ్రామానికి చెందిన అల్వాల రామస్వామి తరుచుగా మద్యం తాగుతుండటంతో అతని భార్య మందలించింది. దీంతో మనస్థాపానికి గురై ఈ నెల 25న ఎవరకి చెప్పకుండా ఇంటినుంచి వెళ్లాడు. ఎంత వెతికినా ఆచూకీ తెలువకపోవడంతో శుక్రవారం అతని భార్య నాగేంద్రమ్మ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన

తాడూరు/ఊర్కొండ: మండలంలోని ఇంద్రకల్ శిర్సవాడ, ఐతోలు గ్రామాలలోని నర్సరీలను, ఉపాధి పనులను శుక్రవారం అదనపు డీఆర్‌డీఓ రాజేశ్వరి పరిశీలించారు. జూలై నెల వరకు మొక్కలను సిద్ధం చేయాలని సిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా ఊర్కొండ మండలంలోని మాదారం చెరువు పూడికతీత పనులను ఎంపీడీఓ కృష్ణయ్యతో కలిసి పరిశీలించారు. ఊర్కొండలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఉన్న నర్సరీని సందర్శించారు. ఎంపీడీఓ ఆంజనేయులు, ఏపీఓ చంద్ర సిద్దార్థ, ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, ఏపీఓ నరసింహ, పంచాయతీ కార్యదర్శి, శ్రీమతి రోజా, క్షేత్ర పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీ

పెంట్లవెల్లి: మండలంలోని జటప్రోలులో ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ దేవేందర్, మండల అధికారులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న శివాలయంను ఎస్‌ఐ రామన్ గౌడు పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్‌తో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఓ మోహన్ కృష్ణ , టి ఏ రవీందర్, పంచాయతీ కార్యదర్శి సుల్తానా, ఫీల్డ్ అసిస్టెంట్ రమాబాయి, కారోబార్ కాజా, గ్రామవాసులు నీలవర్ధన్ రెడ్డి, జమ్ములు, చిన్న తదితరులు పాల్గొన్నారు.



ఊర్కొండలో కూలీలతో మాట్లాడుతున్న అదనపు డీఆర్‌డీఓ రాజేశ్వరి